www.tmedia.net.in
10 ANNIVERSARY Celebration

మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 53
పేజీలు : 3

బుధవారం 10.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## బంగారం ధరకు రెక్కలు

### ఒక్కరోజే రూ.5వేలు పెరిగిన పసిడి ధర



**టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:** బలమైన ప్రపంచ ధోరణులకు అనుగుణంగా మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర అమాంతం పెరిగింది. 10 గ్రాముల పసిడి ధర రూ.5,080 పెరిగి రూ.1,12,750కి చేరుకుని జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, సోమవారం 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం రూ.1,07,670 వద్ద ముగిసింది. అయితే మంగళవారం పసిడి ధర ఢిల్లీలో భారీగా పెరిగి రూ.1,12,750 చేరింది.


**భారీగా పెరిగిన వెండి ధర :** మంగళవారం వెండి ధర కూడా కేజీ రూ.2,800 పెరిగి రూ.1,28,800కి (అన్ని పన్నులు కలిపి) చేరుకుంది. ఈ క్రమంలో జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. గత మార్కెట్ సెషన్ లో ఈ విలువైన లోహం కేజీ రూ.1,26,000 వద్ద స్థిరపడింది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా మంగళవారం ఔన్సు బంగారం ధర 3,659.27 డాలర్లకు చేరుకుంది. స్పాట్ గోల్డ్ ఔన్సు 3,658.38 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. ఇది 16.81 అమెరికా డాలర్లు లేదా 0.46 శాతం పెరిగింది.

**ఆ పరిస్థితులే కారణం :** గత వారం అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు వెలువడడంతో బంగారానికి భారీగా డిమాండ్ ఏర్పడిందని వ్యాపారులు తెలిపారు. యూఎస్‌లో బలహీనమైన లేబర్ మార్కెట్ డేటా ద్రవ్య విధాన సడలింపు అవకాశాలను పెంచిందని, ఇది పెట్టుబడిదారులను బంగారం వంటి సురక్షితమైన ఆస్తుల్లో ఇన్వెస్ట్ చేసేందుకు కారణమైందని అభిప్రాయపడ్డారు. డాలర్ ఇండెక్స్ బలహీనపడడం కూడా మరో కారణమని భావిస్తున్నారు. కాగా, డాలర్ ఇండెక్స్ 0.17 శాతం తగ్గి, 97.29 వద్ద ట్రేడవుతోంది.

## ఉపరాష్ట్రపతిగా...

# సి.పి.రాధాకృష్ణన్ విజయం

- సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



**టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్?డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బీఎస్? సుదర్శన్? రెడ్డిపై విజయం సాధించారు. దీనితో భారత 17వ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఎన్?డీఏ అభ్యర్థిగా నిలబడిన ఆయనకు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరపున పోటీ చేసిన జస్టిస్? సుదర్శన్? రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీనితో 152 ఓట్ల మెజారిటీతో రాధాకృష్ణన్ ఘనవిజయం సాధించారు.

### పోలింగ్ జరిగిందిలా!

ఉపరాష్ట్రపతి ఎన్నికల ఎలక్టోరల్ కాలేజ్?లో మొత్తం 781 మంది సభ్యులు ఉండగా, అందులో 752 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 15 ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయి. వాస్తవానికి ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక కావాలంటే 377 ఓట్లు సాధించాలి. అయితే అధికార ఎన్?డీఏ కూటమి తరఫున పోటీ చేసిన సీపీ రాధాకృష్ణన్?కు 452 ఓట్లు వచ్చాయి. ఇండియా కూటమి తరపున పోటీ చేసిన జస్టిస్? బి సుదర్శన్? రెడ్డికి 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో జస్టిస్ సుదర్శన్? రెడ్డిపై రాధాకృష్ణన్? సునాయాసంగా (152 ఓట్ల భారీ మెజారిటీ) గెలిచారు.

### జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి భర్తీ చేసేందుకు ఇవాళ పోలింగ్ జరిగింది. ఈ పదవి కోసం ఎన్?డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీపడ్డారు.

ఈ పోలింగ్‌లో మొదట ప్రధాని నరేంద్రమోదీ ఓటు వేశారు. తర్వాత వరుసగా కేంద్రమంత్రులు ఓటు వేశారు. ఈ ఎన్నికలో ఎంపీలకు గులాబీ రంగు బ్యాలెట్ పత్రాలు పంపిణీ చేయగా తమ ప్రాధాన్యం ప్రకారం ఆయా అభ్యర్థులకు ఓట్లు వేశారు.మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఇతర సీనియర్‌నేతలు వరుసగా వచ్చి ఓటు వేశారు. సమాజ్‌వాదీపార్టీ అధినేత అఖిలేశ్‌యాదవ్ సహా ఇండీ కూటమి నేతలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### వార్ వన్‌సైడ్ అయిపోయింది!

పార్లమెంటు ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యులు 788 మంది ఉండగా ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఈ 781మంది ఓటు వేసేందుకు అర్హులు. అయితే నలుగురు సభ్యులు ఉన్న బీఆర్?ఎస్?, ఏడుగురు సభ్యులు ఉన్న బీజేడీ, ఒక సభ్యుడు ఉన్న శిరోమణి అకాలీదళ్ ఓటింగ్‌లో పాల్గొనడం లేదని ముందే ప్రకటించాయి. ఈ పన్నెండు మందిని మినహాయిస్తే, ఉపరాష్ట్రపతి ఎలక్షన్? పోలింగ్‌లో 769 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ ఎన్నికలో గెలిచేందుకు 391 మంది సభ్యుల ఓట్లు అవసరం కాగా, అధికార ఎన్?డీఏకు 425 మంది సభ్యులు ఉన్నారు. వైసీపీకి చెందిన 11మంది కూడా ఎన్?డీఏ కూటమికే మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 324 మంది ఎంపీల మద్దతు మాత్రమే ఉంది. ఈ గణాంకాల ప్రకారం ఎన్?డీఏ అభ్యర్థి గెలుపు లాంఛనమే అయ్యింది. ఓటమి ఖాయమని తెలిసినప్పటికీ, ఈ ఎన్నికలో విపక్ష పార్టీలు అన్నీ చివరి వరకు కలిసికట్టుగా ఉండడం గమనార్హం.

## అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి

- బీజేపీ నేతల్లో సీపీ రాధాకృష్ణన్‌కీలకం
- తమిళనాడు మోడీగా పార్టీలో పేరు



**టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:** భారత 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ దక్షిణ భారతదేశంలో బీజేపీ నేతల్లో కీలకమైనవారు. తమిళనాడు మోడీ గా పార్టీలో ఆయనకు పేరుంది. బీజేపీలో అత్యంత విశ్వాసపాత్రుడు, వివాద రహితుడిగా చెబుతారు. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించిన సీపీ రాధాకృష్ణన్ 16వ ఏట నుంచి ఆర్?ఎస్?ఎస్?, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. ఇప్పుడు ఆ అనుభవమే దేశ రెండో అత్యున్నత పదవిని అధిష్ఠించేస్థాయికి తీసుకెళ్లింది.

### రాజకీయ జీవితం

సీపీ రాధాకృష్ణన్ 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. ఇందులో పొన్నుసామి ఆయన తండ్రి పేరు. బీబీఏ పట్టభద్రుడైన సీపీ రాధాకృష్ణన్, కళాశాల రోజుల్లో టేబుల్ టెన్నిస్, అథ్లెట్‌గా ఉన్నారు. క్రికెట్, వాలీబాల్ క్రీడలపై అమితాసక్తి కనబరిచేవారు. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్థాయికి చేరుకోవాలనే కోరికతో ఆయన పేరునే రాధాకృష్ణన్‌కు ఆయన తల్లి పెట్టారు. సీపీ రాధాకృష్ణన్ 16వ ఏట నుంచి ఆర్?ఎస్?ఎస్?, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి 1998, 1999 ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 2004 నుంచి 2007 వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. అప్పట్లో 93 రోజులపాటు తమిళనాడులోని ప్రతి నియోజకవర్గాన్ని చుడుతూ 19వేల కిలోమీటర్ల మేర రథయాత్ర నిర్వహించి నదుల అనుసంధానం, అంటరానితనం, ఉగ్రవాదం నిర్మూలన గురించి ప్రచారం చేపట్టారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసిన రాధాకృష్ణన్ 3.89 లక్షల ఓట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యారు. 2019 ఎన్నికల్లోనూ కోయంబత్తూరు స్థానం నుంచి పోటీచేసిన రాధాకృష్ణన్ ఓటమి పాలయ్యారు.

**గవర్నర్‌గా సేవలు**

2023 ఫిబ్రవరి 12న తొలిసారి ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 2024 మార్చి 19న అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో ఆ మరుసటిరోజు నుంచి తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. 2024 జులై 27న మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయిన ఆయన, ప్రస్తుతం అక్కడే సేవలందిస్తున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిచిన ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఆ పీఠాన్ని అధిష్ఠించిన మూడో వ్యక్తిగా రికార్డులకెక్కారు.


### అంచెలంచెలుగా ఎదుగుతూ!

సీపీ రాధాకృష్ణన్ 1998, 1999లో ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ-జౌళి ఛైర్మన్‌గా, పార్లమెంటరీ కమిటీ-పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, కన్సల్టేటివ్ కమిటీ, స్టాక్ ఎక్స్ఛేంజ్ అక్రమాలపై దర్యాప్తునకు సంబంధించిన పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలలో సభ్యుడిగా పనిచేశారు. 2004లో పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. తైవాన్‌కు వెళ్లిన మొదటి పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోనూ ఆయన సభ్యుడిగా ఉన్నారు. సీపీ రాధాకృష్ణన్ 2016 నుంచి 2020 మధ్యకాలంలో కాయిర్-కొబ్బరి పీచు బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. 2020లో కేరళ భాజపా వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమితులై 2022 వరకు పనిచేశారు. ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రస్తుతం దేశ రెండో అత్యున్నత పదవికి ఎన్నికయ్యారు.

## నేపాల్‌లో..

# రాజకీయ సంక్షోభం

- ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా





**టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:** నేపాల్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది. సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. ఉప ప్రధానితో సహా పది మంది మంత్రులు కూడా ఇప్పటివరకు రాజీనామా చేశారు. ఓలీ రాజీనామా చేస్తే.. మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.

నేపాల్‌లో రాజకీయ సంక్షోభం.. ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామానేపాల్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది. సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. ఉప ప్రధానితో సహా పది మంది మంత్రులు కూడా ఇప్పటివరకు రాజీనామా చేశారు. ఓలీ రాజీనామా చేస్తే.. మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ తరుణంలోనే రాజీనామా ప్రకటన వెలువడింది.మరోవైపు ఐదు డిమాండ్లతో నిరసనకారులు వీధుల్లోకి వచ్చారు. అనేక నగరాల్లో భారీ హింస చెలరేగింది. ఇదిలావుంటే ప్రధాని ఓలి చికిత్స కోసం దుబాయ్ వెళ్లాలని యోచిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో, అతని ఆస్తి, విదేశీ పెట్టుబడుల గురించి కూడా చర్చ జరుగుతోంది. ఓలికి నేపాల్‌లో 60 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని, అలాగే స్విస్ బ్యాంకు ఖాతాల్లో కోట్లాది రూపాయలు జమ అయ్యాయని తెలుస్తోంది.73 ఏళ్ల కె.పి.శర్మ ఓలి నేపాల్ ప్రధానమంత్రిగా మూడుసార్లు పనిచేశారు. తొలిసారిగా ఆయన ఈ పదవిని అక్టోబర్ 2015 నుండి ఆగస్టు 2016 వరకు నిర్వహించారు. రెండోసారి ఆయన ఫిబ్రవరి 2018లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి మే 2021 వరకు ఆ పదవిలో కొనసాగారు. జూలై 2024లో ఆయన మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. నేడు, అంటే సెప్టెంబర్ 9న ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. రాజకీయ అస్థిరత మధ్య, ఓలి చికిత్స కోసం దుబాయ్ వెళ్లాలని యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దేశంలో కొనసాగుతున్న హింస, నిరసనల కారణంగా, ఆయన ఆరోగ్యం, భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

- మోడల్ నియోజకవర్గంగా మధిర
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క





**టి మీడియా, సెప్టెంబర్ 9, ఎర్రుపాలెం:** గ్రామీణ మౌలిక వసతులు అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోనీ ఎరుపాలెం మండలంలో పలు గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, అంగన్వాడి భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మధిర నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా నియోజకవర్గంలో ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వస్తువులను పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, కోరికలను దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఒక కొత్త దిశలో పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్యవారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

### గ్రామ గ్రామాన ఘన స్వాగతం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు, వందలకోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో భారీగా జనం తరలివచ్చారు. డబ్బు చప్పుళ్ళు, మంగళ హారతులతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎం పై ప్రేమతో పూల వర్షం కురిపించారు.


### అభివృద్ధి పనుల పై సమీక్ష

మంగళవారం మధ్యాహ్నం బనిగండ్లపాడు లో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సి ఉన్న అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం

- జాతీయ సగటు కంటే అధిక వృద్ధి సాధన
- సీఎం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై సమీక్ష

**టి మీడియా, సెప్టెంబర్ 9, అమరావతి బ్యూరో :** సుస్థిర ఆర్థిక వ్యవస్థను సాధించాలంటే వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, త్రైమాసిక ఫలితాల ఆధారంగా తదుపరి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. జాతీయ సగటును మించి, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో, రాష్ట్ర ప్రణాళిక శాఖ అధికారులు 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక వృద్ధి అంచనాలను ముఖ్యమంత్రికి సమర్పించారు. రెండు అంకెల వృద్ధిపై సంతోషం వ్యక్తం చేసిన సీఎం, “ఎంత లక్ష్యం పెట్టుకున్నాం, దానికన్నా ఎంత ఫలితాలు సాధించాం” అనే విశ్లేషణ అవసరమని అన్నారు. రాష్ట్రానికి విస్తారమైన సముద్రతీరం, సమృద్ధిగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు వంటి అనేక అంశాలు అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. కొన్ని రంగాలు ఆశించిన పురోగతి సాధించకపోవడానికి కారణాలు ఏమిటో తెలుసుకోవడానికి నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు.పర్యాటక రంగం ప్రస్తుతం 17.08 శాతం పురోగతి సాధించినా, కనీసం 25 శాతం వృద్ధి సాధించే అవకాశం ఉందని సీఎం స్పష్టం చేశారు. వృద్ధి పరంగా అంతర్జాతీయ ప్రమాణాలు సాధించడమే లక్ష్యమని ఆయన అన్నారు. రైల్వే, రవాణా, హెూటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని



సూచించారు. అంతేకాక, శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీ వృద్ధి విలువ 3,57,894 కోట్లకు చేరిందని అధికారులు తెలిపారు. గత ఏడాది ఇదే కాలంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈసారి 10.50 శాతం వృద్ధి సాధ్యమైందని వివరించారు. దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం మాత్రమే కాగా, ఆ కంటే ఎక్కువ వృద్ధి సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా బలోపేతమైందని రుజువైంది.

### రంగాలవారీగా చూస్తే

పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏలో 10.76 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు. పశుపోషణ ఉత్పత్తి విలువ 6.65 శాతం పెరిగి 46,751 కోట్లకు చేరింది. చేపల పెంపకం-ఆక్వాకల్చర్ 14.52 శాతం వృద్ధితో 32,110 కోట్లకు పెరిగింది. మాంసం ఉత్పత్తి 8 శాతం పెరిగి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. మైనింగ్-క్వారీయింగ్ రంగం 43.54 శాతం వృద్ధి సాధించి 10,686 కోట్లకు చేరింది. తయారీ రంగం 9.93 శాతం వృద్ధితో 40,515 కోట్లకు చేరింది. నిర్మాణ రంగం 31,550 కోట్లతో 9.57 శాతం వృద్ధి నమోదు చేసింది. రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగిందని అధికారులు వివరించారు.హెూటళ్లు, రవాణా, పర్యాటక రంగం 25,702 కోట్లకు పెరిగి 17.92 శాతం వృద్ధి నమోదు చేసింది. రియల్ ఎస్టేట్- ప్రొఫెషనల్ సర్వీసులు 11.70 శాతం వృద్ధితో 34,324 కోట్లకు చేరాయి. పర్యాటకులు 17.08 శాతం పెరిగి 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు చేరారు. విమాన ప్రయాణికులు 21.1 శాతం వృద్ధితో 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారని అధికారులు వివరించారు.

# వాట్సాప్ గ్రూప్‌లో అలర్ట్

- గంటన్నరలోనే దొరికిన దొంగ

**టీ మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ :**
వాట్సాప్?ను సాధారణంగా మెసేజ్?లు పంపడానికి, సమాచారాన్ని స్నేహితులతో పంచుకోవడానికి వినియోగిస్తాం. అయితే అదే వాట్సాప్?తో ఏకంగా ఓ చోరీ కేసును గంటల వ్యవధిలోనే కొందరు గ్రూపు సభ్యులు ఛేదించి నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రోజూ మాదిరిగానే ఇంటి ముందు ఆటోను పార్క్ చేసి పొద్దున్న లేచి చూడగా కనిపించలేదు. దీంతో ఆ ఆటో యజమాని ఈ విషయాన్ని తన స్నేహితులకు వాట్సాప్ గ్రూప్?? ద్వారా తెలియజేయడు. వారు ఇదే విషయాన్ని మరికొన్ని గ్రూపులకు షేర్? చేశారు. దీంతో గంటన్నర కాల వ్యవధిలోనే నిందితుడిని రెడ్?హ్యాండెడ్?గా పట్టుకుని పోలీసులకు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన హైదరాబాద్?లోని బొల్లారంలో చోటుచేసుకుంది.

**ఇంటి ముందు పార్క్ చేసిన ఆటో**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝూర?ండ్‌కు చెందిన బిపిన్‌రాజ్ యాదవ్ హైదరాబాద్?లోని



బొల్లారం ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. అతను ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే ఆదివారం రాత్రి తన ఇంటి ముందు ఆటో పార్క్ చేశాడు. అయితే తరువాత రోజు ఉదయం బయటికి వచ్చి చూడగా ఆటో కనిపించలేదు. సమీపంలోని సీసీ కెమేరా ఫుటేజీలను బిపిన్? పరిశీలించాడు. దానిలో రాత్రి 2 గంటల సమయంలో ఓ వ్యక్తి తన ఆటోను తీసుకెళ్తున్నట్లు గుర్తించాడు.

**సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా**

వెంటనే తన ఆటో ఫొటోలను, సీసీ కెమెరా ఫుటేజీని 'ఝూర?ండ్? ఏక్?తా సమాజ్?' వాట్సాప్? గ్రూప్?లో పోస్టు చేశాడు. ఆ గ్రూపులోని సభ్యులు ఈ సమాచారాన్ని ఇతర గ్రూపులకూ షేర్ చేశారు. దీంతో ఉదయం 11.30 సమయంలో బంజారాహిల్స్ రోడ్డునెంబర్-10 స్టార్ ఆసుపత్రి సమీపంలో ఝూర్?ండ్ వాసి కల్లుకుమార్ తన ఆటోను పార్క్ చేస్తుండగా పక్కనే చోరీకి గురైన ఆటో కనిపించింది. అయితే ఆ ఆటోను ఎవ్వరూ గుర్తు పట్టకూడదని ఓ వ్యక్తి స్టిక్కర్లు తొలగిస్తూ కనిపించాడు. ఈ ఘటనను తన ఫోన్?లో వీడియో తీసి వాట్సాప్? గ్రూప్?లో షేర్ చేశాడు. దీంతో ఆ గ్రూపు లోని సభ్యులు అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని పట్టుకుని బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. వారు నిందితుడిని అల్వాల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిని విచారించగా అతడు జీడిమెట్ల రోడ్డామినిస్ట్రీ కాలనీకి చెందిన రోహిత్ అని తెలిసింది. చోరీ చేసిన ఆటోను తన స్నేహితుడు రఘురామ్?కు ఇవ్వగా, అతడు తన బంధువులను తీసుకెళ్లే క్రమంలో బంజారాహిల్స్?లోనే పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. దొంగలను కూడా సులభంగా పట్టుకోవచ్చు: సోషల్ మీడియాను సరదాలకే కాదు తలచుకుంటే దొంగ లను కూడా సులభంగా పట్టుకోవచ్చని ఈ వాట్సాప్? గ్రూపు సభ్యులు నిరూపించారు. ఒక సాధారణ వాట్సాప్ గ్రూప్?? మెసేజ్? అలర్ట్?తో గంటల వ్యవధిలోనే ఆటోను, నిందితుడిని పట్టుకుని కేసు ఛేదించినందుకు బంజారాహిల్స్ పోలీసులు హర్షం వ్యక్తం చేశారు. ఇంత జాగరూకతతో వ్యవహరించిన ఈ వాట్సాప్? గ్రూపు సభ్యులను పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు.

# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

- మంత్రుల రాజీనామా
- దుబాయ్‌కి ప్రధాని ఓలి

**టి మీడియా, సెప్టెంబర్ 9, ఢిల్లీ బ్యూరో:**
హిమాలయ దేశం నేపాల్ సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది.



**రాజకీయ సంక్షోభం..?**

ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రిజైన్ చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది.

**దుబాయ్‌కి ప్రధాని ఓలి**

తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్‌కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ఫ్లైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# చికిత్స నిమిత్తము ప్రభుత్వం ఆర్థిక సహాయం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, సెప్టెంబర్ 9, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం నివాసి దుంపల భాస్కరా రావు అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల ఎల్ ఓ సి మంజూరు చేపించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్యాసేవల ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పి నరసింహమూర్తి, టి శ్రీనివాస్, కే మల్లేష్, వీరయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ఫార్ములా ఈ-కార్ రేసు రిపోర్ట్

- స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ :**
ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. తదుపరి ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే ఏసీబీ మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అర్వింద్‌ను మూడు సార్లు విచారణకు పిలిచి ప్రశ్నించింది. ప్రభుత్వం నుంచి గ్రీన్? సిగ్నల్? రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదైంది.



**స్పందించిన కేటీఆర్**

ఫార్ములా ఈ-కారు రేసు కేసులో ఏమీ లేదని, తానిక్కడే ఉంటానని ఎవరైనా వచ్చి లైడిటెక్టర్ పరీక్ష చేసుకోవచ్చని పరోక్షంగా ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేసు కోసం అన్ని రకాలుగా ప్రయత్నించినట్లు తెలిపారు. రూ.46 కోట్లు హెచ్?ఎండీఏ నుంచి ఇవ్వమని తానే ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఆ నగదు అక్కడి ఖాతాకు చేరాయని, రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదన్నారు. తాము మాత్రం కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలపై పోరాడతామని తెలిపారు. తనపై, ముఖ్యమంత్రిపై ఏసీబీ కేసులు ఉన్నందున ఇద్దరమూ లైడిటెక్టర్ పరీక్ష ఎదుర్కొందామని కేటీఆర్ సవాల్? విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు : ఫార్ములా ఈ-రేస్?లో ప్రతి రూపాయికి లెక్క ఉంటే అవినీతి ఎక్కడ జరిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జ్ షీట్లు వేసినా ఏమీ చేయలేరని, సీఎం రేవంత్? రెడ్డి, తాను ఇద్దరం లైడిటెక్టర్ పరీక్ష ఎదుర్కొందామని సవాల్? విసిరారు. హైదరాబాద్?లో కేటీఆర్‌ను గ్రూప్- 1 అభ్యర్థులు కలిసిన నేపథ్యంలో ఆయన ఆ అంశంపై మాట్లాడారు. పరీక్ష పేపర్ లీక్ అయిందని సమాచారం రాగానే పరీక్షలు తాము గతంలో రద్దు చేశామని, అవకతవకలు జరిగాయని యువత మొత్తుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. చివరికి కోర్టు ఏదో తప్పిదం జరిగిందని మంగళవారం తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కార్? రేసింగ్? కేసులో బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్? ఇప్పటికే ఏసీబీ విచారణకు రెండుసార్లు హాజరైన విషయం తెలిసిందే. రెండోసారి పిలిచినప్పటికీ చట్టాలపై ఉన్న గౌరవంతో వెళ్లానని ఆయన వివరించారు. ఒకటే ప్రశ్నను ఏసీబీ అధికారులు తిప్పి తిప్పి అడిగారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులని తానే ప్రశ్నించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో జైలుకెళ్లినందుకు, తమను కూడా జైల్లో పెట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆక్షేపించారు. మమ్మల్ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారని, తనను అరెస్ట్ చేస్తే చేసుకోవచ్చని ఏసీబీ అధికారులకు చెప్పానట్లు వివరించారు. అదే చేసి ఉంటే జైల్లో ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటానని, ఇలా తనపై వందల కొద్దీ కేసులు పెట్టినా భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కేసులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం

**టీ మీడియా ,సెప్టెంబర్ 9 ,దేవరకద్ర :**
దేవరకద్ర బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి పై అక్రమ కేసు పెట్టి జైలు కి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఇవాళ కోర్టు బెయిల్ మంజూరు చేయడం తో ఇరవై రోజుల తరువాత జిల్లా జైలు నుండి విడుదలైన జెట్టి నరసింహారెడ్డి కి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ దేవరకద్ర లో పాలన మూడు కేసు లు,ఆరు బెదిరింపులు అన్నట్టు సాగుతుందనిఒక పథకం ప్రకారం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి పై అక్రమ కేసు నమోదు చేశారు. స్టేషన్ బెయిల్ ఇచ్చేఅవకాశం ఉన్నాపార్టీ మారలేదని కక్ష్యతోజైలు కిపంపారని, ఈఅక్రమకేసులు, వేధింపులు, బెదిరింపులు, దాడుల అంశం సీఎం దృష్టికి వెళ్లడం లేదా అని ప్రశ్నించారు అక్రమ కేసులను అన్ని విధాల ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ అక్రమ కేసులకు, జరుగుతున్న పరిణామాలకు స్థానిక ఎమ్మెల్యే మూల్యం చెల్లించుకోక తప్పదు. అభివృద్ధి చేయమని ప్రజలు అవకాశం ఇచ్చారు. వ్యాపారస్థులు ,కల్లు,వైన్స్,రేషన్ షాప్స్, క్రషర్ యజమానులను ఇలా అందరినీబెదిరిస్తున్నారని,పోలీస్అధికారులునిష్పక్షపాతంగావ్యవహరించలనితప్పు చేస్తే కేసు పెట్టండి. ఇలా చిన్న చిన్న కారణాలకు వేధించోద్దు. దేవరకద్ర లో 20 నెలల తరువాత కూడా మేము తెచ్చిన నిధులతో కట్టినవి ప్రారంభిస్తున్నార మాజీ ఎమ్మెల్యే విమర్శించారుసీఎం సహాయ నిధి చెక్కుఅందచేత



టీ మీడియా, ఆగస్టు 9 చిన్నంబావి: మండల పరిధి లోని కొప్పునూర్ గ్రామానికి చెందిన రాగుల శేఖర్, కు సీఎం సహాయ నిధి నుండి 60,000/- మంజూరైన చెక్కును గ్రామానికి చెందిన వడ్డేమాన్ బొజ్జమ్మ, అనారోగ్య సమస్య తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సహాయ నిధి నుండి 1,50,000/- చెక్కులను మంజూరు చేయించారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిచుపల్లి యాదవ్, అందజేశారు. చెక్కులు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి మంత్రి జూపల్లి కృష్ణారావు, కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్, మండల యు%ఎ%వ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న, గ్రామ నాయకులు చక్రధర్ రెడ్డి, బాలు యాదవ్, పెద్ద చిన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పుల్లారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళా పెట్రోల్ బంకు కొరకు స్థలంసేకరణ

**టీ మీడియా, సెప్టెంబరు 9, పెబ్బేరు:**
పెబ్బేరు మండలంలోని తోమల పల్లె గ్రామం దగ్గర 104 సర్వే నెంబర్లు. లో పెబ్బేరు మహిళా సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు వేయడానికి స్థల సేకరణ చేయడం జరిగింది అదేవిధంగా పెబ్బేరు మండలంలోని శాఖాపురం శివారులో ఎన్ హెచ్ 7.163. సర్వేనెంబర్ లో జాతీయ రహదారిపై ఫిషరీస్ ఎక్స్పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సలచేకరణ చేయడం జరిగింది 45 కోట్ల తో ఫిషరీస్ ఎక్స్పోర్ట్ సెంటర్ ని ఏర్పాటుకూ స్థలం సేకరించటం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎమ్మార్వో మురళి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిరా మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ వెంకటరమణ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ యుగేందర్ రెడ్డి జిల్లా అసెంబ్లీ సెక్రటరీ రణధీర్ రెడ్డి డైరెక్టర్ రాములు. వడ్డే అంజి మిర్చి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాళోజి నారాయణరావు జయంతి

- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**టీ మీడియా, సెప్టెంబరు 9, పెబ్బేరు :**
మండలం వై శాఖపురం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం రోజు పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా కవి ఉద్యమం నడిపిన ప్రజావాది అయినా కాళోజి ప్రజా హక్కుల కోసం పోరాడారని. తెలంగాణ జీవిత చలనశీలి పుట్టుక,చావులు కాకుండా బతుకంతా తెలంగాణకి ఇచ్చిన మహనీయుడు అని స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పనిచేస్తున్న ఖయ్యూం మండల స్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల ఆధ్వర్యంలో వారికి శాలువా, పులామాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనపర్తి జిల్లా టిపియుఎస్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్,స్కూలు ఉపాధ్యాయులు విజయ్ కుమార్,రామచంద్రుడు, బలపాల విజయ్,సురేష్,జయప్రకాష్, శ్రీనివాసులు,విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాళోజీ నారాయణరావు జయంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 9, మేడ్చల్:**
ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కమిషనర్ ఎన్.వేంకటేశ్వర నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజీ సేవలను, ఆయన రచనల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా కమిషనర్ గుర్తుచేసుకున్నారు. తెలంగాణ భాష, సంస్కృతి కోసం కాళోజీ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కుక్కలకు వ్యాక్సినేషన్ డ్రైవ్

**టీ మీడియా, సెప్టెంబర్ 9, మేడ్చల్ :**
దుండిగల్ మున్సిపాలిటీ నందు 100 రోజుల ప్రణాళికలో భాగంగా, బ్లూ క్రాస్ సొసైటీ వారి భాగస్వామ్యంతో వీధి కుక్కలకు , పెంపుడు కుక్కలకు పెద్ద ఎత్తున ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించినారు, దుండిగల్ వార్డ్ ఆఫీస్ నందు క్యాంపు నిర్వహించినారు, దుండిగల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల యందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈరోజు 264 వీధి కుక్కలకు మరియు పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయించడం జరిగింది, అలాగే 21 వీధి కుక్కలను స్టెరైజేషన్ ఆపరేషన్ కోసం ఏ బి సి సెంటర్ కు పంపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , బ్లూ క్రాస్ సొసైటీ షెల్టర్ డైరెక్టర్ ఆర్ ఎస్ కె మీరు అక్కడే ఉన్నారు ఆర్ ఎస్ కె కుమారి , దుండిగల్ వెటర్నరీ డాక్టర్ శైలజ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం

- సామర్థ్యాలు మెరుగయ్యే విధంగా బోధన


**టి మీడియా, సెప్టెంబర్ 9, కొల్లాపూర్ :**
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై మంచిగా చదువుకోవాలని ఏరోజు పాఠాన్ని ఆరోజు పూర్తిగా వచ్చేంతవరకు నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధన అందించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. భోజనం బాగుంటుందా మెనూప్రకారం పెడుతున్నారని కలెక్టర్వి ద్యార్థిని అడిగితెలుసుకున్నారు విద్యార్థినులకు వండిన భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, అందులో ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను కూడా తనిఖీ చేశారు. భోజన సరఫరా విధానం, వంటగది నిర్వహణ, నిల్వ సదుపాయాలను పర్యవేక్షించారు. పాఠశాలలోని పలు విభాగాలను, సదుపాయాలను, పరిశీలించారు. కలెక్టర్, విద్యార్థుల సంఖ్యను, వారికి అందజేస్తున్న ఆహారం వివరాలను ప్రిన్సిపల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను పాటించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని ప్రతిరోజూ పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. తనిఖీల సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఈ అంశాలను విని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన 10వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు, వారి చదువు, అవసరాలు, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, పూర్తి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. రోజువారీ పర్యవేక్షణలో భాగంగా పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సందర్శన ముగిసిన అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**టీ మీడియా సెప్టెంబరు 9 ,పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణం అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న నర్మద భర్త ఈశ్వర్ రెడ్డి ఎస్ ఏ మ్యాథమెటిక్స్ లో వనపర్తి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిగారు మరియు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేతులమీదుగా నర్మద గారు అవార్డు అందుకున్నారు వినూత్న బోధనా పద్ధతుల్లో బోధిస్తూచిన్నారుల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తున్న నర్మద మేడం గారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం సంతోషదాయకమని తోటి ఉపాధ్యాయులు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు.





# మాల్స్ మరియూ మార్వాడిలు మాకోద్దు

- మా ఊరు షాపులే మాకు ముద్దు
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**ఈ మీడియా, సెప్టెంబర్ 9 ,వనపర్తి బ్యూరో :**
మాల్స్, మార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన అఖిలపక్ష ఐక్యవేదిక . భారతదేశంలో స్వదేశీ వస్తువులు కొనాలని పిలుపునిచ్చిన కొన్ని సంస్థలను అనుసరించి, మనము కూడా మన ప్రాంతంలో మాల్స్ మరియూ మార్వాడి లతో ఏ వస్తువు కొనకుండా, సొంత ఊరి షాపులని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, మరియు చిరు వ్యాపారులు అయిన కూరగాయల షాపులు,చిన్న చిన్న కిరాణాలు,ఎలక్ట్రికల్ షాపులు చిన్న చిన్న బట్టల షాపులు, ప్లంబర్స్ ను, బంగారు పని చేసే గోల్డ్ స్మిత్ లను రక్షించాలని ప్రజలందరీ భాగస్వామ్యంతో మేము కూడా కంకణం కట్టుకుని ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ తన స్వగృహంలో ఈరోజు పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు. సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ఈనెల 14న ఆదివారం రోజు ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశాదరన్ మహారాజ్ వనపర్తి వస్తున్నందున ఆయనకు ఆహ్వానం పలుకుతూ దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశంలో ఆయన సమక్షంలో ఉద్యమాన్ని ప్రకటిస్తామని, మరియు హైదరాబాదులో ఉండే మేధావులు ప్రజా ఉద్యమకారులు డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, విఠల్ గారినీ వనపర్తికి ఆహ్వానించి.. అతి చిన్న జిల్లా అయిన వనపర్తి లో పెద్ద పెద్ద మాల్ లు ఎలా పర్మిషన్ ఇస్తున్నారని, అవి ఉండకూడదని, అలాగే మార్వాడి షాపులలో నాసిరకమైన వస్తువుల అమ్మకాన్ని నిరసిస్తూ, వనపర్తి జిల్లాలో చిరు వ్యాపారులను రక్షించాలని, వారికోసం ప్రజా ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించామని, వనపర్తి ప్రజలు,అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు , కార్మికులతో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటామని అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. మరొక విషయం చిన్న జిల్లా అయిన మనకు ఐదు మండలాలే వనపర్తి కి వస్తారు. ఆ మండలాల నుంచి వచ్చే జనాలను మాత్రమే సరుకులు కొంటారు.. వనపర్తి మున్సిపలీటీ పరిధిలో అధికంగా ఉండే జనాలు మాల్ లలో కొనడం వలన చిరు వ్యాపారులు దెబ్బతింటున్నారు ప్రజలందరూ గమనించి, మీరు పలు విధాలుగా చెల్లించే చందాలు కానీ పేదవారికి ఆదుకునేందుకు డబ్బులు ఉదారంగా ఇస్తుంటారు, మరి మన వెంటే ఉంటూ మనలో ఉంటున్న చిరు వ్యాపారస్తులకు అండగా ఉండలేరా ? తప్పకుండాఉండాలని అఖిలపక్ష ఐక్యవేదిక ఆశిస్తుంది. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ తో పాటు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య, బి ఆర్ ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు రామస్వామి, నాగరాజు, రమేష్, జింగిడిపురం రవి , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు ల్లోకి దళారులకు నో ఎంట్రీ


- అక్రమాలకు అడ్డుకట్ట పడ్డట్టే
- పంట పండించిన రైతులకే ప్రవేశం

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలో మార్క్?ఫెడ్?, ఇతర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దళారులను అనుమతించరు. పంట పండించిన రైతులు మాత్రమే తమ ఉత్పత్తులను తెచ్చి అమ్మాలి. తప్పనిసరిగా వారు ఆధార్‌కార్డు కలిగి ఉండాలి. ధ్రువీకరణ కోసం కొనుగోలు కేంద్రాల్లో ఇపోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలతో ధ్రువీకరణ అనంతరమే వారి నుంచి పంట తీసుకుంటారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**నోడల్ ఏజెన్సీ ఏర్పాటు**

రాష్ట్రంలో జొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, పెసలు, కందులు వంటి పంటలకు సరైన ధరలు రానప్పుడు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా వాటిని మద్దతు ధరకు కొంటోంది. ఈ కేంద్రాలకు దళారుల బెడద ఎక్కువైంది. రైతుల వద్ద తక్కువ ధరకు పంట కొంటున్న వ్యాపారులు, కొనుగోలు కేంద్రాలకు వచ్చి ఎక్కువకు అమ్ముతున్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వీరికి అడ్డుకట్ట వేసేందుకు అన్ని రాష్ట్రాల్లో ఆధార్ కార్డుల నమోదు ఆధారిత కొనుగోళ్ల విధానం చేపట్టాలని, దీనికోసం నోడల్ ఏజెన్సీని ఏర్పాటు




చేయాలని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు ఇటీవల లేఖ రాసింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ కొత్త విధానంపై ఉత్తర్వులు జారీ చేసింది.

**తప్పులు ఉంటే ఆ పత్రాలు ఇవ్వాలి**

ప్రతి కొనుగోలు కేంద్రంలో ఇపోస్ యంత్రం ఏర్పాటు చేస్తారు. వాటిలో రాష్ట్రంలో రైతులందరి భూముల సర్వే నంబర్లు, పంటల సమాచారం (వ్యవసాయశాఖ పంట నమోదు) ద్వారా లింక్? చేస్తారు. రైతులు తమ పంట ఉత్పత్తులతో ఆయా కేంద్రాలకు వచ్చినప్పుడు ముందుగా ఆధార్‌కార్డుతో ఇపోస్‌లో నమోదు చేసుకోవాలి. అందులో రైతు సాగు చేసిన పంట వివరాలను, తెచ్చిన పంట సరిచూసి తర్వాత కొనుగోళ్లకు అనుమతిస్తారు. ఇపోస్ యంత్రంలో రైతు భూమి, పంటల వివరాలున్నా, ఆధార్ కార్డు లేకపోయినా, పేరు, ఇతర వివరాల్లో తప్పులున్నా జాయింట్ కలెక్టర్ వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకొని ఆ పత్రాన్ని తెచ్చి సమర్పిస్తే పంటను కొనుగోలు చేస్తారు. ప్రస్తుతం ధాన్యం, పత్తేతర కొనుగోలు కేంద్రాలకే పరిమితం చేశారు. త్వరలో పౌర సరఫరాల శాఖ, సీసీఐల ద్వారా జరిగే వరి, పత్తి కేంద్రాల్లోనూ అమలు చేయనున్నారు.

### కొత్త విధానం అమలుకు మార్క్‌ఫెడ్ సిద్ధం

ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా కొత్త విధానం అమలుకు మార్క్‌ఫెడ్ సిద్ధమైంది. తమ పరిధిలోని అన్ని కొనుగోలు కేంద్రాలు, సహకార సంఘాల్లో వెంటనే ఇపోస్ యంత్రాలను కొనుగోలు చేయాలని సంస్థ ఎండీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో త్వరలో పెసలు కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. 58,728 ఎకరాల్లో పెసర పంట వేయగా, 16,326 క్వింటాళ్ల దిగుబడిని అంచనా వేస్తున్నారు. దీంతో ఖమ్మం, సంగారెడ్డి, వికారాబాద్ తదితర జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు.

## కలెక్టర్ మొక్కలు నాటారు..

- నిర్వాహకులు రక్షణ మరిచారు

**టి మీడియా, సెప్టెంబర్ 9,జనగామ :**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో ఆరు రోజుల క్రితం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గిరక తాటి మొక్కలు నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు రక్షణ లేక విరిగి ఎండిపోయిన దుస్థితిలో కనిపిస్తున్నాయి. ఈ మొక్కల సంరక్షణ చూడాల్సిన నిర్వాహకులు వాటి రక్షణ మరిచారు. ఈ మొక్కలను ఎవరైనా ఆకతాయిలు కావాలని విరిచారా లేక జంతువులు ఏవైనా తిన్నాయా అనేది తెలియదు కానీ, ప్రభుత్వం చేస్తున్న పని కొందరి నిర్లక్ష్యం కారణంగా లక్ష్యానికి చేరువ కాకుండా పోతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏకంగా జిల్లా కలెక్టర్ నాటిన మొక్కలకే రక్షణ లేదంటే ఇక జిల్లాలోని మిగతా చోట్ల వన మహోత్సవ కార్యక్రమం ఏ విధంగా అమలు జరుగుతుందన్న అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా నాటిన ప్రతి మొక్క చుట్టూ ముళ్ల చెట్లతో రక్షణ కవచాలు ఏర్పాటు చేసి వాటి ఎదుగుదలకు అవసరమైన నీటిని అందించాల్సిన అవసరం ఉందంటున్నారు.

## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు

- జనరల్ ర్యాంకింగ్ లిస్టు రద్దు

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:**



గ్రూప్-1 జనరల్ ర్యాంక్ లిస్టును రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు నేడు తీర్పు వెలువరించింది. గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ నిర్వహించారు. పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇటీవల ఏపీలో నిర్వహించిన గ్రూప్-1లోనూ ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులే అధిక సంఖ్యలో ఉన్నారని వెల్లడించారు. అభ్యర్థులు రాసిన జవాబుల ఆధారంగానే తప్ప మాధ్యమం ఆధారంగా ఉండవని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషినర్ల వాదనల్లో వాస్తవం లేదని వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు, గతంలో ప్రకటించిన జనరల్? ర్యాంకింగ్? లిస్టును రద్దు చేస్తూ తీర్పు వెల్లడించారు.

## కార్డియాక్ అరెస్టుకు జాగ్రత్తలు తప్పనిసరి

- ఉన్నట్లుండి ప్రాణాలు కోల్పోతున్న యువకులు

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:**

నృత్యం చేస్తూ ట్రాఫిక్ కానిస్టేబుల్ కుప్పకూలి మృతి. పెళ్లి బరాత్‌లో డ్యాన్స్ చేస్తూ యువకుడి ఆకస్మిక దుర్మరణం.' ఇవి ఇటీవల చోటుచేసుకున్న ఘటనలు. నాట్యం చేస్తూ, వ్యాయామం చేస్తూ వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా కుప్పకూలి మరణిస్తున్న ఘటనలు ఇటీవల పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని నిమ్స్? వైద్యులు డాక్టర్? సాయి సతీష్? తెలిపారు. గుండెపోటు, కార్డియాక్? అరెస్టుకు దారితీసే కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు.



**ప్రధాన కారణాలు ఇవే**

వెంట్రిక్యులర్? ఫైబ్రిలేషన్? టాచీకార్డియా (సీవీపీటీ) అనేది కార్డియాక్? అరెస్టుకు దారి తీస్తుంది. వేగంగా డ్యాన్స్? చేసినప్పుడు, ఆటలాడినప్పుడు, పరిగెత్తడం వల్ల గుండెలో అసాధారణ విద్యుత్తు ప్రసరణ జరగుతుంది.గుండె దాని వాల్వుల్లో అసాధారణ పరిస్థితి, అధిక కొలెస్ట్రాల్?, అధిక రక్తపోటు, తీవ్ర శారీరక శ్రమతో రక్త ప్రసరణలో ఆకస్మిక మార్పులు, ఆకస్మిక గుండె వైఫల్యానికి దారితీయవచ్చు.చాలామందిలోపుట్టుకతోనేవచ్చేహైపర్ట్రోఫిక్‌అబ్ర ష్టివ్కార్డియోమయోపతికూడా ఓ కారణం.మరి కొంతమందికి జన్యులోపాలు, కార్డియోమయోపతి, మందుల ప్రభావం వల్ల కూడా సీవీపీటీ హార్ట్? స్ట్రోక్? వస్తుందట.

**ఇలా చేస్తే ఆరోగ్యానికి మంచిదట**

శారీరానికి రోజుకు 1 గంట పాటు వ్యాయామం అవసరం.సమతుల ఆహారం తీసుకోవాలి.రోజులో కనీసం 7-8 గంటల పాటు నాణ్యమైన నిద్ర అవసరం.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

కుటుంబంలో ఎవరికైనా హెచ్?ఓసీఎం, సీవీపీటీ ఆరోగ్య సమస్యలు ఉంటే మిగతా వారు తప్పకుండా హార్ట్? స్క్రీనింగ్? పరీక్షలు చేయించుకోవాలి. హెచ్?ఓసీఎం సమస్యతో బాధపడుతున్న వారు తరచుగా కఠినమైన వ్యాయామాలు, నృత్యాలు, ఆటలు, ఎక్కువ శారీరక శ్రమ చేయకూడదు.అధిక రక్తపోటు, మధుమేహం, పొగ, మద్యపానం అలవాటు, చెడు కొలెస్ట్రాల్? ఉంటే ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఈసీఈ, 2డీఈకో, టీఎంటీ లాంటి పరీక్షలు చేయించుకోవాలి.సాధారణ వ్యక్తులకు సంబంధించి 35 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఏటా ఒక్కసారైనా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలి.

ఇవి కూడా లక్షణాలే : అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్? వంటి గుండె జబ్బుకు ముప్పు కారకాలేవి ఉండవు. తినేదీ ఆరోగ్యకరమైన ఆహారం. క్రమం తప్పకుండా వ్యాయామమూ చేస్తుంటారు. చూడటానికి ఆరోగ్యంగా కనిపిస్తారు. అయినా కూడా ఉన్నట్టుండి గుండెపోటు సంభవిస్తుంటుంది. చిన్న వయసులో, గుండెపోటులో ఇదొక రకం. సకాలంలో స్పందించి చికిత్స తీసుకోకపోతే, ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే.

**గుండె సంబంధిత సమస్యలతో నిత్యం ఓపీలకు వచ్చే రోగులు ఇలా :**

గాంధీ ఆసుపత్రి : 60 నుంచి 80నిమ్స్? ఆసుపత్రి : 250 నుంచి 300ఉస్మానియా ఆసుపత్రి - 100-120

గుండె నొప్పికి ఇవి సంకేతాలు

గుండెపోటు వచ్చినప్పుడు ఛాతీలో ఎడమవైపు నొప్పి వస్తుంది. బరువు మోస్తున్నట్లు ఉంటుంది.ఆయాసం, చెమటలు పడతాయి. ఇలా అయినప్పుడు వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లడం తప్పనిసరి. అన్ని పరీక్షలు చేసి ఫలితాలు అనుగుణంగా చికిత్స చేయించుకోవాలి. ఒకవేళ అవసరమైతే యాంజియోగ్రామ్, శస్త్రచికిత్స చేస్తారు.

## సీఎం ఇల్లు అయితేనేం..కూల్చేయాల్సిందే..

- అందరికీ ఆదర్శంగా రేవంత్ రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 9వంగూరు:**



అభివృద్ధి విషయంలో తరతమ భేదాలు చూడకూడదని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ మాటను ఆచరించి చూపి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపట్టిన 4 లేన్ల రోడ్డు నిర్మాణ పనుల వేళ.. తన ఇంటి ఇంటి ప్రహరీ అడ్డు రావడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కూల్చేయాలని ఆదేశాలిచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలోని మొత్తం 43 ఇళ్లను పాక్షికంగా కూల్చేయాల్సి వచ్చింది.ఈ క్రమంలోనే సీఎం ఆదేశాలతో.. కొండారెడ్డిపల్లిలో రెండు రోజుల క్రితం అధికారులు రేవంత్ రెడ్డి ఇంటి ప్రహరీ గోడను కూడా కూల్చివేశారు. దీనిపై అదనపు కలెక్టర్ దేవసహాయం మాట్లాడుతూ, విస్తరణలో ఇళ్లు కోల్పోయే వారికి పరిహారం అందించాలని 2 నెలల క్రితమే సీఎం తమను ఆదేశించారని, ఆ ఆదేశాల మేరకే రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసినట్లు వివరించారు.కాగా.. రెండు రోజుల క్రితం అధికారులు ముఖ్యమంత్రి ఇంటి ప్రహరీ గోడను కూల్చివేయడంతో.. ప్రస్తుతం ఆ గోడ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. ఈ విషయంలో గ్రామస్థులు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసిస్తున్నారు. సీఎం అయినప్పటికీ.. ఎలాంటి బేధం లేకుండా.. గోడను కూల్చేయాలని అధికారులకు ఆదేశాలివ్వడం.. గ్రేట్ అంటూ అభినందిస్తున్నారు.

## సినీ ప్రముఖుల ఇళ్లకు ఎక్సైజ్ కానిస్టేబుల్

- ఆరా తీయగాడ్రగ్స్ కేసులో ఇరికిస్తానంటూ

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్‌లో పలువురు సినీ ప్రముఖులను వేధించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు చివరికి టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కాడు. డ్రగ్స్ కేసులో ఇరికిస్తానంటూ సినీ సెలబ్రిటీలను భయపెట్టడం, వారి ఇళ్లకు వెళ్లి వేధించడం, పెద్ద ఎత్తున బెదిరింపులు గురిచేయడం వంటి పనులతో.. కలకలం రేపిన అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడి వ్యవహారంపై లోతైన దర్యాప్తు జరుగుతోంది.తెలంగాణ ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు, తన హోదాను మించిపోయి ఇన్‌స్పెక్టర్‌గా చెప్పుకుంటూ ఈ నిర్వాకానికి పాల్పడ్డాడు. తన వాట్సాప్ డీపీ, స్టేటస్‌లలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ అని పేర్కొంటూ తాను ఉన్నతాధికారిననే భావన కలిగించేవాడు. అలా ప్రముఖులను వేధింపులకు గురిచేశాడు.




టాలీవుడ్‌లో అప్పుడప్పుడు డ్రగ్స్ కేసులు పెద్ద ఎత్తున దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో.. సినీ ప్రముఖుల ఇళ్లలో అకస్మాత్తుగా వెళ్లి తనే అధికారినని చెప్పి తనిఖీలు జరిపేవాడు. ఇంట్లో డ్రగ్స్ దొరికితే కేసులో ఇరికిస్తాను అని బెదిరించి వారిని మానసికంగా వేధించేవాడు.

ఆపై వారి నుంచి డబ్బు దండుకునేందుకు కుట్ర పన్నాడు.ఇటీవల కాలంలో ఉమామహేశ్వరరావు బెదిరింపులు మరింత ఎక్కువవ్వడంతో.. కొందరు బాధితులు ధైర్యం చేసి నగర పోలీసులను సంప్రదించారు. ఈ ఫిర్యాదు స్వీకరించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి, గోప్యంగా సమాచారం సేకరించారు. ప్రాథమిక విచారణలోనే ఉమామహేశ్వరరావు చేస్తున్న ఓవరాక్షన్ ఏంటో తెలిసిపోయింది. దీనితో టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక బృందం ఉమామహేశ్వరరావుపై కన్నేసింది. అతడి ప్రతి కదలికను పర్యవేక్షిస్తూ సరైన సమయాన్ని ఎంచుకుని అతడిని అదుపులోకి తీసుకుంది. అరెస్టు అనంతరం అతడిని కస్టడీలోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. అతడు ఒంటరిగా ఈ వ్యవహారం జరిపాడా..? లేక మరెవరైనా వ్యక్తులు లేదా అధికారులు అతనికి తోడుగా ఉన్నారా..? అనే అంశంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.ప్రస్తుతం ఉమామహేశ్వరరావును కస్టడీలో ఉంచి పోలీసులు అతని కాల్ డేటా, ఫైనాన్షియల్ లావాదేవీలు, సోషల్ మీడియా అకౌంట్లను పరిశీలిస్తున్నారు. అతడు ఇంతకాలం ఎవరి ఇళ్లకు వెళ్లాడు, ఎవరిని బెదిరించాడు, ఆర్థిక లావాదేవీలు జరిగాయా వంటి అంశాలను వెలికితీస్తున్నారు. త్వరలోనే అతడిపై పూర్తి వివరాలతో కేసు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు చేపట్టనున్నారు.

## తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలి

- జాగృతి అధ్యక్షురాలు కవిత

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్:**



ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు కవిత. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. లెఫ్ట్ టు రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె.ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు కవిత. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం



## ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ జయంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 9 ముదిగొండ**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సూపరింటెండెంట్ బండి భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాళోజీ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు, పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు నవ్య, సుహాన, పంచాయతీ కంప్యూటర్స్ నరేష్, రవి, నాగుల్ మీరా, విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో వ్యర్థాలు

- విమానాలకు పొంచి ఉన్న ముప్పు
- మొక్కుబడిగా సాగుతున్న ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు

**టి మీడియా, సెప్టెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:**



శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే కాదు, అంతర్జాతీయంగానూ ఎంతో గొప్పగా గుర్తింపు పొందింది. ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు దక్కించుకుంది. అలాగే ప్రయాణికులకు అత్యుత్తమ సేవలను అందిస్తోంది. పచ్చదనం, పరిశుభ్రతకు మారుపేరుగా నిలవాల్సిన విమానాశ్రయ జీవి వైవిధ్య ప్రాంతం (బయోకర్జర్వేషన్ జోన్??), ఇప్పుడు చెత్త, మురుగు వ్యర్థాలతో కంపుకొడుతుంది. విమానాశ్రయానికి సమీపంలో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థాలు దాని ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాయి.

**అతి దగ్గరలో పలు గ్రామాలు**

విమానాశ్రయం శివారులోని శంషాబాద్?, ధర్మగిరి, మామిడిపల్లి, రషీద్?గూడ, బహదూర్?గూడ, పోశెట్టిగూడ, చిన్న గోల్కొండ, గొల్లపల్లి, పెద్దగోల్కొండ, హమీదుల్లానగర్?, తొండుపల్లి ప్రాంతాలు బయో కన్జర్వేషన్? పరిధిలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భారీ గిడ్డంగులు, కోళ్ల ఫారాలు, ఫంక్షన్? హాళ్లు, చెత్త డంపింగ్? కేంద్రాలు, చేపల చెరువులు, భారీ నిర్మాణాల అనుమతులను ఏఏఐ నిషేధించింది. నిర్మాణానికి విమానాశ్రయం అధికారుల నుంచి ఎన్‌వోసీ తప్పనిసరి. ఇవేవీ లేకుండానే కొందరు భారీ నిర్మాణాలు చేపడుతున్నారు.

**చెత్తకుప్పగా మారిన బయోకన్జర్వేషన్ జోన్**

ఫలితంగా ఈ జీవ వైవిధ్య ప్రాంతం (బయోకన్జర్వేషన్ జోన్) ఇప్పుడు చెత్తకుప్పగా మారింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన మురుగు, వ్యర్థాలను ఇక్కడ పారబోస్తున్నారు. పచ్చని చెట్లు, మొక్కలతో ఆహ్లాదకరంగా ఉండాల్సిన ఈ ప్రాంతం ఇప్పుడు దుర్వాసనతో నిండిపోయి, కంపు కొడుతుంది. ఇది విమానాశ్రయ భద్రతకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తోంది.ఈ వ్యర్థాల వల్ల పక్షుల సంచారం విపరీతంగా పెరిగింది. విమానాశ్రయ రన్‌వేకు అతి సమీపంలో పక్షులు గుంపులుగా తిరుగుతున్నాయి. విమానం టేకాఫ్ లేదా ల్యాండింగ్ సమయంలో పక్షులు ఇంజిన్లలోకి వెళ్తే పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. ఈ పరిస్థితి వల్ల ప్రయాణికుల భద్రత ప్రమాదంలో పడుతోంది. ఎంతో కట్టుదిట్టమైన భద్రత ఉండే విమానాశ్రయంలో ఇలాంటి పరిస్థితి రావడం ఆశ్చర్యకరంగా ఉంది.

**మొక్కుబడిగా సమావేశాలు**

ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్జీఐఏ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిటీని నియమించింది. ఈ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా జిల్లా పాలనాధికారి, జీహెచ్ఐఏఎల్ అధికారులతో పాటు సభ్యులుగా శంషాబాద్ తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎంపీవో ఉన్నారు. మూడు నెలలకు ఓసారి సమావేశాలు జరగాలి. కానీ ఇవి మొక్కుబడిగా సాగుతున్నాయి. 40 రోజుల వ్యవధిలో ల్యాండింగ్ అవుతున్న 7 విమాన సర్వీసులు పక్షులను ఢీకొట్టాయి.

"ఎయిర్‌పోర్ట్ బయోకన్జర్వేషన్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. బహదూర్‌గూడలో చెత్త డంపింగ్ కేంద్రం మా దృష్టికి రాలేదు. అక్రమ నిర్మాణాల యజమానులకు తాఖీదులు ఇచ్చాం."-సుమన్‌రావు, కమిషనర్ శంషాబాద్ మున్సిపాలిటీ

**ఇవే నిషేధాలు :** విమానాల రాకపోకలకు ఆటంకాలు కలిగించే పక్షుల సంచారాన్ని పెంచే కార్యకలాపాలను ఎయిర్?పోర్ట్స్? అథారిటీ ఆఫ్? ఇండియా నిషేధించింది. ఈ బయోకన్జర్వేషన్ జోన్‌లో భారీ గిడ్డంగులు, కోళ్ల ఫారాలు, చెత్త డంపింగ్? కేంద్రాలు, చేపల చెరువులు, భారీ నిర్మాణాలకు అనుమతి లేదు. ఒకవేళ ఏ నిర్మాణం చేపట్టాలన్నా, విమానాశ్రయం అధికారుల నుంచి ఎన్?వోసీ తప్పనిసరిగా ఉండాలి. కానీ కొన్ని చోట్ల ఈ నిబంధనలను పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.ముఖ్యంగా విమానాశ్రయ రన్‌వేకు అతి దగ్గరలో వ్యర్థాలను పారవేయడం వల్ల పక్షులు విపరీతంగా పెరుగుతున్నాయి. చెత్త డంపింగ్ కేంద్రాలు, కోళ్ల ఫారాలు పక్షులకు ఆహార వనరులుగా మారతాయి. ఈ పక్షులు గుంపులుగా సంచరించడం వల్ల విమానాలకు ప్రమాదం కలిగే అవకాశం ఉంది. గాలిలో ఎగురుతున్న పక్షులు విమాన ఇంజిన్లలోకి దూరితే పెను ప్రమాదాలు సంభవించవచ్చు. దీనిని బర్డ్ స్ట్రైక్ అంటారు. గతంలో ఇలాంటి ఘటనలు ప్రపంచవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల్లో జరిగాయి.

## శ్వేతా రెడ్డి వర్ధంతి

**నివాళులర్పించిన మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**టీ మీడియా, సెప్టెంబర్ 9, వనపర్తి బ్యూరో :**



మంగళవారం రోజు మాజీ మంత్రి వర్యులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత రెడ్డి మొదటి వర్ధంతి కార్యక్రమం జడ్చర్లలో నిర్వహించారు , ఈ సందర్భంగా ఆమె స్మృతికి ఘనంగా నివాళులు అర్పిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు తదితరులు నివాళులు అర్పించారు.

## తెలుగు భాషా దినోత్సవం వేడుకలు


**టీ మీడియా, సెప్టెంబర్ 9 ,ఆత్మకూరు :**




ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ లో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ లతా మరియు గంగాధర్ అలాగే ఉప ప్రధానోపాధ్యాయులు అభిలాష ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తెలుగు ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు కవి సమ్మేళనం మరియు నన్నయ,తిక్కన్న,ఎర్రన్న లాంటి కవిత్రయం వేషధారణలు మరియు తెలంగాణ తల్లి వేషధారణ మరియు రుద్రమదేవి ఏకపాత్రాభినయంతో పాటు తెలుగు భాషకు హృదయం లాంటిది సాహిత్య క్రీడా అయినా అష్టావధానంను పాఠశాల 9వ.తరగతి విద్యార్థులచే నిర్వహించారు. త్రిలింగ భాష తెలుగు భాష కావున మాతృభాషను ప్రేమించు.పరభాషలను గౌరవించండి అని తెలియజేస్తూ అందరికీ తెలంగాణ తెలుగు మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కుఅందచేత

**టీ మీడియా, సెప్టెంబర్ 9 చిన్నంబావి:**



మండల పరిధి లోని కొప్పునూర్ గ్రామానికి చెందిన రాగుల శేఖర్, కు సీఎం సహాయ నిధి నుండి 60,000/- మంజూరైన చెక్కును గ్రామానికి చెందిన వడ్డేమాన్ బొజ్జమ్మ, అనారోగ్య సమస్య తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సహాయ నిధి నుండి 1,50,000/- చెక్కులను మంజూరు చేయించారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిచూపల్లి యాదవ్, అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్, మండల యు%ఎ%వ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న, గ్రామ నాయకులు చక్రధర్ రెడ్డి, బాలు యాదవ్, పెద్ద చిన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.